Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, అక్టోబరు 5, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ట్రంప్ మాటను లెక్కచేయకుండా!! గాజాలో మళ్లీ..



ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందానికి హమాస్ సిద్ధంగా ఉందని.. బందీల విడుదలకు అంగీకరించిందిని.. గాజాలో దాడులు ఆపాలని.. అమెరికా అధ్యక్షుడు ఇజ్రాయెల్‌కు పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆ మాటను లెక్కచేయకుండా మళ్లీ దాడులు కొనసాగిస్తోంది. శనివారం గాజాలో ఇజ్రాయెల్ బలగాలు జరిగిపిన దాడుల్లో ఆరుగురు మరణించారు. బందీల విడుదలతో పాటు ట్రంప్ ప్రతిపాదనలో పలు అంశాలకు హమాస్ అంగీకరించిందని.. అమెరికా ఈ యుద్ధాన్ని ముగించే దిశగా ముందుకు వెళ్తోందని ట్రంప్ స్వయంగా

(మిగతా 2వ పేజీలో)



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో తిరోగమనంలో వైద్యం

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదు**

**పార్టీ నేతలతో కలసి కొత్తపేట టిమ్స్ నిర్మాణం పరిశీలించిన హరీశ్**

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం తిరోగమనంలో ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తాము ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను 30 నుంచి 70 శాతానికి పెంచితే నేటి రేవంత్ సర్కార్‌లో అది 55 శాతానికి పడిపోయిందని విమర్శించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, వివేకానందగౌడ్, చింత ప్రభాకర్‌లతో కలిసి శనివారం ఆయన ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో

(మిగతా 2వ పేజీలో)


### త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

# కాల్ సెంటర్ ఏర్పాటు

ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు

మొదటి రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

ఫిర్యాదులు, సంబంధిత అంశాల కోసం కాల్ సెంటర్



తెలంగాణ రాష్ట్రంలో తొలి రెండు దశల్లో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిన

(మిగతా 2వ పేజీలో)



## 'స్థానిక' రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

సోమవారం విచారించనున్న జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం



## ప్రయాణికులకు బిగ్ షాక్.. బస్సు ఛార్జీల పెంపు!

హైదరాబాద్: తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక భారం మోయలేని తరుణంలో.. జంట నగరాల్లో ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచాలని నిర్ణయించుకుంది. పెరిగిన ఈ ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. సిటీ బస్సుల్లో సోమవారం(అక్టోబర్ 6వ తేదీ నుంచి) పెంచిన ఛార్జీలను.. అదనపు చార్జీల రూపంలో వసూలు చేయనున్నారు. మొదటి మూడు స్టేజీల వరకు రూ.5 పెంపు, నాలుగో స్టేజ్ నుంచి రూ.10 పెంపు వర్తించనుంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పెంచిన ఛార్జీలు వసూలు చేస్తారు. అలాగే.. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు ప్రారంభించింది. రాబోయే రెండేళ్లలో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. ఎలక్ట్రిక్ బస్సుల మౌలిక సదుపాయాల వ్యయాన్ని సమకూర్చుకునేందుకు సిటీ బస్సుల్లో

(మిగతా 2వ పేజీలో)



## ఆమెరికాలో కాల్పులు..

**హైదరాబాద్‌కి చెందిన విద్యార్థి మృతి**

## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మారదు

::: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





## సింగపూర్‌కు కేటీఆర్

# రేవంత్ రెడ్డిపై ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలు

వీడియో విడుదల చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి

ప్రశాంత్ కిషోర్ తానే గొప్పవాడిననే భ్రమలో జీవిస్తున్నారని వ్యాఖ్య

ఆయన కొన్ని రాష్ట్రాలలో ఫెయిల్ అయిన నాయకుడు అని చురక

పక్క రాష్ట్రాల గురించి కాకుండా బీహార్ గురించి ఆలోచించాలని హితవు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ప్రశాంత్ కిశోర్ ఇతర రాజకీయ నాయకులపై విమర్శలు చేస్తూ తానే గొప్పవాడిననే భ్రమలో జీవిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ కొన్ని రాష్ట్రాలలో ఫెయిల్ అయిన రాజకీయ నాయకుడని విమర్శించారు. ఇప్పుడు జన్ సురాజ్ పార్టీ పేరుతో బీహార్ ప్రజలను ఆకర్షించాలనుకుంటున్నప్పటికీ, ఆయన సిద్ధాంతాలు అక్కడ పనిచేయడం లేదని అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు రేవంత్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని

(మిగతా 2వ పేజీలో)



# తమ క్లయింట్లు పార్టీ మారలేదు

**బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారు**

**ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి తరఫు న్యాయవాదులు**

హైదరాబాద్ : తమ క్లయింట్లు పార్టీ మారలేదని, వంద శాతం బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి తరఫు న్యాయవాదులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట వాదన వినిపించారు. స్పీకర్ తదుపరి విచారణ ను

(మిగతా 2వ పేజీలో)

## మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు: అమిత్‌షా



బస్తర్: మావోయిస్టులను మార్చి 31, 2026 నాటికి నిర్మూలిస్తామని.. వారితో చర్చల ప్రసక్తే లేదంటూ బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తేల్చి చెప్పారు. మావోయిస్టులతో ఇక చర్చల ప్రసక్తే లేదన్న అమిత్ షా.. లొంగిపోవాల్సిందేనన్నారు. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని.. లొంగిపోయిన వారందరికీ పునరావాసం కల్పిస్తామంటూ అమిత్ షా పేర్కొన్నారు. శనివారం ఆయన 'బస్తర్ దసరా లోకోత్సవ్' కార్యక్రమంలో మాట్లాడుతూ.. మావోయిస్టులతో చర్చలు జరిపే అవసరం లేదని స్పష్టం చేశారు. మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నాయి. బస్తర్ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి నక్సలిజమే. బస్తర్ శాంతికి భంగం కలిగిస్తే భద్రతా బలగాలు తగిన రీతిలో సమాధానం చెబుతాయంటూ అమిత్ షా హెచ్చరించారు. ప్రధాని మోదీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ. 4 లక్షల కోట్లకు పైగా నిధులు ఇచ్చింది. మావోయిజం వల్ల తప్పుదారి పట్టినవారు హింసను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలంటూ అమిత్ షా పిలుపునిచ్చారు.

# ప్రయాణికులకు బిగ్‌షాక్.. బస్సు ఛార్జీల పెంపు!




అదనపు ఛార్జీని విధించేందుకు సర్కార్ అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 25 డిపోలు ఉన్నాయి. అందులో 6 డిపోల పరిధిలో 265 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా.. ఈ ఏడాదిలో అందుబాటులోకి రానున్న మరో 275 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక భారాన్ని మోయలేం.. అందుకే చార్జీలు పెంచాల్సి వస్తోందని టీజీఎస్ఆర్టీసీ అంటోంది.

**ఆర్టీసీకి లాభాల పంట..**

**దసరా ఆదాయం రూ.110 కోట్లు**

దసరాకి పెంచిన చార్జీలతో తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)కి భారీగా ఆదాయం సమకూరింది. రూ.110 కోట్లు ఆదాయం ఆర్జించింది. 50 శాతం అదనపు ఛార్జీలను ఆర్టీసీ వసూలు చేసింది. కాగా, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 5,300 స్పెషల్ బస్సులు నడిపింది. వీటిలో కొన్ని సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడిపింది. తిరుగు ప్రయాణానికి సంబంధించి అక్టోబర్ 5, 6 తేదీల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేసింది. ఈ ప్రత్యేక బస్సులను హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్‌తోపాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి నడిపింది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలకు సర్వీసులు నడిపింది. దసరా స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం టికెట్ ధరలను సవరించారు. అక్టోబర్ 5, 6 తేదీల్లో స్పెషల్ బస్సుల్లోనూ సవరణ చార్జీలు అమలు చేస్తోంది.

# ట్రంప్ మాటను లెక్కచేయకుండా!! గాజాలో మళ్లీ..

ప్రకటించారు. అటుపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు సైతం 'ట్రంప్ గాజా ప్లాన్' తొలి దశ తక్షణమే అమలు కాబోతోందని అన్నారు. ఆ వెంటనే ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ సైతం దీనిని ధృవీకరించారు. దీంతో పలు దేశాల అధినేతలూ ట్రంప్ కృషికి అభినందనలు తెలియజేశారు కూడా. అయితే.. అనూహ్యంగా.. ఈ ప్రకటనలు వెలువడిన గంటల వ్యవధిలోనే గాజాపై ఇజ్రాయెల్ బలగాలు విరుచుకుపడ్డాయి. గాజా సిటీలో జరిపిన దాడుల్లో నలుగురు పౌరులు మృతి చెందగా.. దక్షిణ భాగంలోని ఖాన్ యూనిస్ వద్ద మరో ఇద్దరు చనిపోయినట్లు అక్కడి అధికారులు ధృవీకరించారు. అయితే తాజా దాడులపై ఇజ్రాయెల్, అమెరికా, హమాస్ వైపుల నుంచి స్పందన రావాల్సి ఉంది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ సరిహద్దులో హమాస్ సంస్థ జరిపిన మెరుపు దాడిలో 1,200 మంది మరణించారు. మరో 251 మంది బంధీలుగా తీసుకెళ్లారు. పాలస్తీనియన్ భూభాగాల్లో ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్ల విస్తరణ.. వాళ్ల చేతుల్లో పాలస్తీనా పౌరులు హింసకు గురి కావడం, అల్-అక్సా మసీదు వద్ద ఘర్షణలు, జెనిన్ శరణార్థి శిబిరంపై దాడులు.. ఈ వరుస పరిణామాలు హమాస్ దాడికి కారణాలు. ఈ భారీ దాడికి ప్రతిగా.. ఇజ్రాయెల్ గాజాపై ఆపరేషన్ ఐరన్ స్వోర్డ్స్ చేపట్టింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా జరిపిన దాడుల్లో 66, 000 మందికి పైగా మరణించారు. మృతుల్లో మహిళలు, చిన్నారులే అధికంగా ఉన్నారు. విధ్వంసంతో పాటు గాజాను దిగ్బంధించి.. మానవతా సాయాన్ని అందకుండా ఇజ్రాయెల్ బలగాలు చేశాయి. విద్యుత్ కొరత, తిండి, నీరు లేక అక్కడి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అయితే తాము హమాస్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడులు జరుపుతున్నామని, పౌరులను రక్షణ కవచంలా వాళ్లు ఉపయోగించుకుంటున్నారంటూ ఇజ్రాయెల్ చెబుతూ వస్తోంది. ఈ క్రమంలో



ట్రంప్ ఎంట్రీతో పరిస్థితి మారింది. అదే సమయంలో బంధీల విడుదల కోసం ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెరుగుతూ వస్తోంది.. ఈ తరుణంలో.. ట్రంప్ ప్రతిపాదించిన 20-పాయింట్ల శాంతి ఒప్పందానికి హమాస్ అంగీకారం తెలిపింది. ప్రస్తుతం 48 మంది బంధీలు ఉన్నారని, వారిలో 20 మంది జీవించి ఉన్నారని తెలుస్తోంది. తొలి దశలో భాగంగా.. బంధీల విడుదలకు సిద్ధంగా ఉందని తెలిపింది.

# రేవంత్ రెడ్డిపై ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలు

విమర్శించారు. బీహార్ ఎన్నికల కోసం మాత్రమే ఇలా చేస్తూ ప్రతి ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి పేరును ఉపయోగించడం సరికాదని అన్నారు. బీహార్‌లో వలసలు తగ్గించడంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రశాంత్ కిశోర్ పక్క రాష్ట్రాల గురించి కాకుండా బీహార్ గురించి ఆలోచించాలని సూచించారు. బీహార్ అభివృద్ధి కోసం ప్రణాళికలు చెప్పకుండా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను విమర్శించడమేమిటని ప్రశ్నించారు. రాజకీయాలు చేయాలనుకుంటే బీహార్‌కు ఏం చేస్తారో చెప్పాలని సూచించారు. బీహార్ ప్రజలను తక్కువ చేసి మాట్లాడిన రేవంత్ రెడ్డి తమ గడ్డపై అడుగుపెడితే తగిన గుణపాఠం చెబుతామని ఇటీవల ప్రశాంత్ కిశోర్ హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి వెళ్లి రేవంత్ రెడ్డిని ఓడిస్తానని శపథం చేశారు. రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీ కూడా కాపాడలేరని అన్నారు. ఈ వ్యాఖ్యలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

# తమ క్లయింట్లు పార్టీ మారలేదు

ఈనెల 24కు వాయిదా వేశారు. పది మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని ఆరోపిస్తూ బిఆర్ఎస్ సుప్రీం కోర్టులో పిటిషన్ దా ఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మూ డు నెలల్లోగా విచారణ చేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పీకర్‌కు సూచన చేసింది. దీంతో స్పీకర్ ఆఫీస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించడం జరిగింది. దీనికి ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి మరి కొంత గడువు కోరగా, మిగతా ఎమ్మెల్యేలు స మాధానలిచ్చారు. ఈ మేరకు స్పీకర్ విచారణ ప్రారంభించారు.అందులోభాగంగానేశనివారం ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిల న్యాయవాదులను, పిటిషనర్ల తరపు న్యాయవాదులు %కూశ్రీంశీ =ముఃు% - భూముల విక్రయాలు %కూఃజవతీఅంవఎవత్% మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ ఫీచర్స్ ఆర్టికల్స్ ఆధ్యాత్మిక పర్యటనలు సినిమా ప్రీమియర్ టిక్కెట్లు రాజకీయ పార్టీ సభ్యత్వం జ్యోతిష్య సేవలు ఆధ్యాత్మిక పుస్తకాలు జిల్లా వార్తలు స్థానిక వార్తలు ఆధ్యాత్మిక కంటెంట్ అనేక ప్రశ్నలు సంధించారు. పార్టీ మారినప్పుడు ముఖ్యమంత్రి కండువా కప్పడం, ప్రజల సంక్షే మం, అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రభుత్వం చేపట్టినందున తామూ భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు మీడియా ప్రతినిధుల ముందు చెప్పిన పత్రిక, వీడియో క్లిప్పింగుల గురించి పిటిషనర్ల తరపు న్యాయవాదులు ప్రశ్నించారు. అయితే పత్రికల్లో వచ్చిన కథనాలను కోర్టు పరిగణలోకి తీసుకోరాదని ఎమ్మెల్యేల తరపు న్యాయవాదులు సమాధానమిచ్చారు. గంటకు పైగా స్పీకర్ సమక్షంలో న్యాయవాదులు వాదన వినిపించారు. ఇదిలాఉండగా విచారణ పూర్తయి న అనంతరం బిఆర్ఎస్ పిటిషనర్ల తరపు న్యాయవాది సోమా భరత్ మీడియాతో మాట్లాడుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలైన గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిల క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయ్యిందన్నారు. ఇప్పటికే అనేక సాక్షాధారాలు స్పీకర్‌కు అందజేశామని ఆయన తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమై విచారణను ఎదుర్కోవాలో చెప్పడం మీడియాలో ప్రముఖంగా వార్తలు వచ్చాయని ఆయన చెప్పారు. ఇంకా కొంత మంది సా క్షులను స్పీకర్ ముందుకు తీసుకుని రావాల్సి ఉం దన్నారు. అందుకే స్పీకర్ ఈ నెల ఇరవై నాలుగో తేదీకి విచారణ వాయిదా వేశారని ఆయన తెలిపారు. కాగా ఎమ్మెల్యేలు ఇంకా తాము పార్టీ ఫిరాయించలేదని చెబుతున్నారని ఆయన చెప్పారు. ఏది అడిగినా తమకు సంబంధం లేదంటూ దాట వేశారని ఆయన తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తమ శాసనసభ్యత్వాలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వెళితే తమకు అభ్యంతరం లేదన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ప్రజలకు ఏమి సందేశం ఇద్దామనుకుంటున్నారని అడ్వకేట్ సోమా భరత్ ప్రశ్నించారు.





# మెడికల్ విద్యార్థులకు అలర్ట్.. పీజీ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్

వరంగల్: మెడికల్ పీజీ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి కాళోజీ హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 4వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు. నీట్-పీజీ అర్హత సాధించిన అర్హత సాధించిన విద్యార్థులు OCI, NRI అభ్యర్థులు ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ నమోదు కేవలం మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం రాష్ట్ర మెరిట్ స్థానం నిర్ణయించేందుకు వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది. మెరిట్ జాబితా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సమయంలో అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితా ప్రకటిస్తారు. సీట్ల వివరాలు 2025-26 విద్యా సంవత్సరానికి మేనేజ్‌మెంట్ కోటా కింద అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య వెబ్‌సైట్‌లో వెబ్ ఆప్షన్లకు ముందు ప్రకటిస్తారు. https://pvttspgmed.tsche.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని, స్కాన్ చేసిన ఒరిజినల్ సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి.

# ఆమెరికాలో కాల్పులు.. హైదరాబాద్‌కి చెందిన విద్యార్థి మృతి

హైదరాబాద్: ఆమెరికాలో పెరిగిపోతున్న గన్ కల్చర్ మరో అమాయకుడిని బలి తీసుకుంది. డల్లాస్‌లో నగరంలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీ నగర్ పరిధిలోని బిఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బిడిఎస్ పూర్తి చేసి.. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాడు. అయితే నేటి తెల్లవారుజామున దుండగుడి కాల్పుల్లో అతను కన్నుమూశాడు. కాల్పులకు పాల్పడింది ఓ నల్ల జాతీయుడని సమాచారం. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం స్పందించాల్సి ఉంది.






# 'స్థానిక' రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో సవాల్

**సోమవారం విచారించనున్న జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం**

న్యూఢిల్లీ: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సర్వోన్నత న్యాయస్థానం తీర్పునకు ఇది విరుద్ధమని పేర్కొంటూ దాఖలు చేసిన ఈ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయనుందని, ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఉల్లంఘించడమేనని వంగ గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో సెప్టెంబర్ 29న పిటిషన్ దాఖలు చేశారు. అంతేగాక స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను గోపాల్‌రెడ్డి సవాల్ చేశారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏ వర్గానికి కేటాయించే రిజర్వేషన్లు అయినా మొత్తం 50 శాతానికి మించకూడదని, కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ నిబంధనను అతిక్రమిస్తోందని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించనుంది. దీంతో ఈ విచారణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో తిరోగమనంలో వైద్యం

టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు చర్యల వల్ల రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. కోవిడ్ సమయంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్‌లో హెల్త్‌సిటీ, హైదరాబాద్‌లో నాలుగు వైపులా నాలుగు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాన్ని ప్రారంభించిందన్నారు. కొత్తపేటలో వెయ్యి పడకల ఆసుపత్రి కోసం సెల్లార్ ప్లస్ అరు అంతస్తులు నిర్మాణం చేశామని గుర్తు చేశారు. అయితే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రెండేళ్లలో పనులు నత్తనడకన నడుస్తున్నాయని, కేవలం ఐదు అంతస్తులు మాత్రమే నిర్మాణం చేశారని విమర్శించారు. అంతేకాక తమ ప్రభుత్వం ఈ ఆసుపత్రికి 24 అంతస్తులకు అనుమతి ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 14 అంతస్తులకు కుదించిందని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉంటే ఇప్పటికే పనులు పూర్తయి, పేద ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చేవన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతో ఆసుపత్రుల నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణాలను ఆరునెలల్లో పూర్తి చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తిట్లమీద ఉన్న శ్రద్ధ ఆరోగ్య కిట్లమీద లేదని విమర్శించారు. పేద ప్రజలకు ఉపయోగ పడే టిమ్స్ నిర్మాణాలను రాజకీయాల కోసం ఆపవద్దని హితవు చెప్పారు.

# ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మారదు

హైదరాబాద్ : రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెం డర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడారు. 2017-18లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీ జినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే బిఆర్ఎస్ ప్ర భు త్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వ హించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభు త్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధ ర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేటు ఇప్పించి రైతులను ఒప్పించానన్నారు. తాను మంత్రి అయిన కొత్తలో 6 శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూ ర్తి చేశామని చెప్పారు. 4లేన్ల రీజినల్ రింగ్ రో డ్డుపై 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6 లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు. సంగారెడ్డి నుండి న ర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవపూర్ వ యా భువనగిరి, చౌటుప్పల్ వరకు 161.518 కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కాల్ సెంటర్ ఏర్పాటు

విషయం తెలిసిందే. మొత్తం ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మిగతా మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించబడతాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎన్నికల సమాచారం, ఫిర్యాదులు మరియు సంబంధిత అంశాలపై వివరాల కోసం 9240021456 నెంబర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలియజేసింది. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 565 జెడ్పీటీసీ స్థానాలకు, 5,749 ఎంపీటీసీ స్థానాలకు, 12,733 గ్రామ పంచాయతీలకు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23న తొలి విడత, అక్టోబర్ 27న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న పోలింగ్ ఉంటుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఏ విడత ఫలితాలను అదే రోజు ప్రకటిస్తారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం వెల్లడించింది.

# సింగపూర్‌కు కేటీఆర్

హైదరాబాద్, వెలుగు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విదేశీ పర్యటనకు వెళ్లారు. తన కుటుంబంతో కలిసి శుక్రవారం సింగపూర్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తన కుమార్తె స్టడీస్ కోసం పలు కాలేజీలను పరిశీలించనున్నట్లు సమాచారం. మళ్లీ సోమవారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చి యథావిధిగా పార్టీ కార్యకలాపాల్లో పాల్గొననున్నారు.

**కాంగ్రెస్ పాలనలో ఆర్థిక విధ్వంసం: కేటీఆర్?**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరుగుతున్నదని కేటీఆర్ ఆరోపించారు. సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్ల వృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ అట్టడుగున ఉండటం దారుణమన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన ట్వీట్ చేశారు సరిగ్గా రెండేండ్ల క్రితం కేసీఆర్ సమర్థ పాలనలో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని తెలిపారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న పారిశ్రామికవేత్త రాజేశ్వరరావు (గోల్డ్ మెన్)

హైద్రాబాద్ (వాయిస్ టుడే):దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం షాద్నగర్ కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గోల్డ్ మెన్ రాజేశ్వరరావు యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు లక్ష్మీనరసింహస్వామి కటాక్షం ప్రజలందరికీ కలగాలని ఈ సందర్భంగా రాజేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మేడిపల్లి రాజు, దుర్గాప్రసాద్, శ్రావణ్ తదితరులున్నారు.





## అలయ్.. బలయ్ వేడుకల్లో బజరంగ్ సేన

హైదరాబాద్, అక్టోబర్ 04: హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'అలయ్.. బలయ్' కార్యక్రమానికి బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు నేతృత్వంలో ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శుక్రవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఐటి ఇంచార్జ్ రజనీ, రామోజీ, బజరంగ్ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మనోజ్ మొగల్గిద్ది, బజరంగ్ సేన తెలంగాణ ఉపాధ్యక్షుడు రాఘవ, హైదరాబాద్ బజరంగ్ సేన యువ కార్యదర్శి నరేష్, బజరంగ్ సేన కార్యదర్శి బండారు హరి, సునీల్ తదితరులు పాల్గొని బండారు దత్తాత్రేయను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు బండారు దత్తాత్రేయను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అలయ్ – బలయ్ సాంస్కృతిక సామరస్యం ఐక్యత యొక్క స్ఫూర్తిని ప్రతిబింబింబించిందని ఆయన అన్నారు.



## భువనగిరిలో ఘనంగా దుర్గా మాత శోభయాత్ర

### – యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):– భువనగిరి పట్టణం లోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలని లొ ఘనంగా దుర్గమాత శోభ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ భాగంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వేలం లొ గెలుపొందిన వారికి అమ్మ వారి చీరల పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లొ భరత్, బింగి నరేష్, క్రాంతి రెడ్డి, శరత్, నిఖిల్ తదితరులు పాల్గోన్నారు.



## ఎర్రకుంట పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలనీ హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు

నాచారం (వాయిస్ టుడే): తార్నాక ఎర్రకుంటలో అక్రమ కట్టడాలలను తొలగించి ఎర్రకుంటను కాపాడాలనీ కోరుతూ సోమవారం హైడ్రా కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో తార్నాకకు చెందిన మహమ్మద్ అబ్దుల్ మనన్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఎర్రకుంట సర్వే నెంబర్ 123,125, 126 మారుతీ నగర్, నాగార్జున నగర్ కాలనీలో గత కొంత కాలంగా కొందరు అనధికారిక, అక్రమ కట్టడాలు చేపడుతున్నారనీ ఆ ఫిర్యాదులో తెలియజేశారు. చెరువును మట్టి వ్యర్థాలతో పూడుస్తూ కుంటను కనుమరుగు చేస్తూ పర్యావరణానికి విఘాతం కల్గించేలా కొందరు ప్రయత్నిస్తున్నారనీ అన్నారు. కుంటను పునరుద్దరించి పర్యావరణాన్ని కాపాడాలనీ కోరారు. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు దసరా పండుగ తరువాత రెండు మూడు రోజుల్లో తగు చర్యలు %×% తీసుకుంటామని తెలిపినట్లు మనన్ మంగళవారం పేర్కొన్నారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఎ

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షునికి అరుదైన గౌరవం

**శేఖర్ సగరకు డాక్టరేట్ అవార్డ్‌ను ప్రధానం చేసిన అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ**

**డాక్టర్ ఉప్పరి శేఖర్ సగరకు శుభాకాంక్షలు తెలిపిన సగర సంఘం నాయకులు**




శేరిలింగంపల్లి, అక్టోబర్ 4 (వాయిస్ టుడే): విద్యార్థి దశ నుంచి ఎబివిపి, ఆర్.ఎస్.ఎస్ లో నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదీక్ష, జర్నలిస్ట్ గా 25 సంవత్సరాల ప్రయాణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, జార్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (%ఖఔజీ%) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా, తన తల్లిదండ్రుల పేరుమీద నెలకొల్పిన బుచ్చమ్మొళ్ళ వెంకటమ్మ పరమయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గా పేద విద్యార్థులకు చేసిన సేవలు, తెలంగాణ సగర కులాన్ని జాగృతం చేయడంలో గత 11 సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను గుర్తించి అమెరిక క్యాలీపోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసింది. దేశ రాజధాని ఢిల్లీ నోయిడా మయూరి విహార్ లోని హెూటల్ హాలిడే ఇన్ లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర కు సగర సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లాల నాయకులు, బీసీ సంఘం నాయకులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.



## యాదగిరిగుట్ట శ్రీరామ్ నగర్ కాలనీ దుర్గామాత శోభాయాత్ర

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట శ్రీరామ్ నగర్ నవరాత్రి ఉత్సవాల 9వ రోజు పూజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఈ సందర్భంగా అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామ్ నగర్ మాజీ ధర్మకర్త పేలిమెల్ల శ్రీధర్ గౌడ్ దుర్గామాత పూజలు జరిపిస్తున్నారు అధిక సంఖ్యలో భక్తులని మాల ధరించి భక్తిశ్రద్ధలతో విజయవంతం చేస్తున్నారు. అక్కడ మహిళలు అమ్మవారికి కుంకుమార్చన రకరకాల అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు దుర్గామాత దగ్గర మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు శోభాయాత్రలో అందరూ యూత్ సభ్యులు అందరూ పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు. ఆ దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నాము.



## దుదిల్ల శ్రీధర్ బాబుకి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(వాయిస్ టుడే) విజయదశమి పర్వదినం సందర్భంగా ఐటీ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు జిల్లా ఇంచార్జ్ దుదిల్ల శ్రీధర్ బాబు ని వారి నివాసంలో మర్యాద పూర్వకముగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు వారితో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగు నూరి కిషోర్ రెడ్డి దుండిగల్ మున్సిపాలిటీ ఓబిసి అధ్యక్షులు కుమార్ యాదవ్ దూలపల్లి సహకార బ్యాంక్ డైరెక్టర్ రాజు మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## వీరసావర్కర్ యూత్ అసోసియేషన్ దుర్గామాత అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర

### – హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):– వీరసావర్కర్ దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర శనివారం రోజు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మేల తాళాలతో భాజా భజంత్రులతో డప్పు సప్పులతో కోలాటాలతో స్వామి అమ్మవారి భజన సంకీర్తనలతో భక్తులతో పెద్ద సంఖ్యలో ఊరేగింపు శోభయాత్ర బ్రహ్మాండంగా జరిగింది. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారి రథం ముందు ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం ఉమ్మడికాయ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి,బిజెపి అధ్యక్షులు పట్టణ రత్నాపురం బలరాం సురేష్ చంద్ర బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం బెండ శ్రీకాంత్ కామెడీ భరత్ సుదగాని అఖిల్ తునికి కళ్యాణ్ టెలిమినేటి రాకేష్ కార్తీక్ మణికంఠ బన్నీ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులుగా గంగాదారి పరమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):–యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులుగా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామానికి చెందిన గంగ దారి పరమేశ్ ను భువనగిరి లో శనివారం జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పరమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్ష పదవి కి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తన వంతు బాధ్యతగా కుమ్మరి సంఘం బలోపేతానికి పాటుపడతానన్నారు. రాష్ట్ర జిల్లా కమిటీల సూచన ప్రకారం కుమ్మరి హక్కుల పోరాటానికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ కార్యదర్శి దరిపెల్లి నవీన్ కుమార్ ల తోపాటు బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణలో నోడల్,రిటర్నింగ్, సహాయ అధికారుల పాత్ర కీలకమైనది

### :- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..( వాయిస్ టుడే ప్రతినిధి ):– ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయ%శీ% గా పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కి సంబందించి,రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు,బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రెవిన్యూ వదిన కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని,ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా



నిర్వహించాలని తెలిపారు.

అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని,ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ కీలకమైనదని అన్నారు. అదనపు కలెక్టర్ నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులకు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, ఎంపీడీవో లు మండల స్పెషల్ ఆఫీసర్ ఆఫీసర్లు, మండల్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన మున్నూరు కాపు విద్యార్థులకు ఎస్ఎస్ సి, ఇంటర్‌లో మెరిట్ అవార్డులు



హైదరాబాద్, అక్టోబర్ 4(వాయిస్ టుడే) నగరంలోని కాచిగూడ లోని విద్యార్థి వసతి గృహం ఆద్వర్యంలోమ్యాడం అంజయ్య హాల్‌లో ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మున్నూరుకాపు విద్యార్థులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ధర్మాదాయ శాఖ ఈఓ ఎస్. అంజనా రెడ్డి అధ్యక్షత వహించారు. మెరిట్ అవార్డు వేడుకలలో పాల్గొన్న విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు. మెరిట్ అవార్డులకు

మొత్తం 545 మంది విద్యార్థుల ఉత్తమ ప్రతిభను గుర్తించి రూ. 10 లక్షల 28వేల వ్యయంతో ఇంటర్ విద్యార్థులకు ఒకోక్కరికి రూ.2,000, ఎస్ఎస్ సి విద్యార్థులకు రూ.1800, చొప్పున పారితోషికం, మెరిట్ సర్టిఫికేట్, షీల్డ్ అందజేశారు. అదేవిధంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి వాస్తవ్యులు డాక్టర్ తుల రవికుమార్, డాక్టర్ కల్పన పోస్ట్ గ్రాడ్యుయేట్ అధ్యాపకులు కుమారుడు తుల శ్రీకర్ 10వ తరగతిలో ప్రతిభ కనబరిచినందుకుగాను నగదు పురస్కారంతో పాటు ప్రశంసాపత్రం మరియు మెడల్ అందజేశారు. ఈ అవార్డుల ప్రదానోత్సవం విద్యార్థులలో మరింత ఉత్సాహాన్ని కలిగించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ ఎం.ఎం.డి. కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి సాధించిన ప్రతిభను గుర్తించి సన్మానించడం ద్వారా మరిన్ని విజయాలను సాధించేందుకు ప్రోత్సాహం లభిస్తుందని, విద్యతో పాటు క్రమశిక్షణ, సేవా భావం పెంపొందించుకోవాలని సూచించారు. విద్య ద్వారా అభివృద్ధి చెంది తమ స్వంత సంఘం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. డిప్యూటీ కమిషనర్ కె. వినోద్ మాట్లాడుతూ"ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇలాంటి గుర్తింపు ఇవ్వడం గొప్ప విషయం. భవిష్యత్తులో ఉన్నత విద్యను లక్ష్యంగా పెట్టుకొని, సమాజానికి సేవ చేసేలా ఎదగాలన్నారు. మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం మాజీ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆకునూరి నర్మధ, కుల నేతలు ఏనుగుల మాణిక్ ప్రభు, పుంజలా దత్తు మూర్తి, తాడేం రమేష్ కుమార్, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట

### పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, అక్టోబర్ 4(వాయిస్ టుడే) ప్రజాస్వామ్యంలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని బలమైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్న ఉద్దేశ్యంతో రెండు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో కోట్లాది మంది పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్షగా నిలుస్తుందని పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ లోని సాయినగర్ ప్రాంతానికి చెందిన పాలడుగు వెంకటకృష్ణ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలుసుకుని పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని తక్షణమే స్పందించి సదరు వ్యక్తికి ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.8,80 వేల చెక్కును బండి రమేష్ వారి స్వగృహానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో చేరుకుని వారికి ఆ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సహాయం పథకం గురించి తెలుసుకున్న బాలానగర్ డివిజన్ టిడిపి పార్టీ అధ్యక్షులు హరిచంద్ స్వయంగా కార్యక్రమానికి హాజరై ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలును కొనియాడారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అన్ని పార్టీల నాయకులు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి టిడిపి నాయకుడు చిలుకూరి హరిచంద్, వినాయక నగర్ అధ్యక్షుడు సిద్దేశ్వర్, మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, రామ్మోహన్ రావు, భరత్, ఆకుల నరేందర్, మహేందర్, రేణుక, సాయి భారతి స్థానిక నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.



## రుద్రారంలో ఘనంగా దేవీ నవరాత్రి పురస్కరించుకొని శ్రీ దుర్గామాత అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం

### భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఊరేగింపు

పటాన్ చెరు: దసరా నవరాత్రి ఉత్సవాలు ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గ్రామ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్న నవరాత్రుల విశేష అలంకరణలతో అమ్మవారి దర్శనమిస్తూ ఈ ఉత్సవాల్లో అమ్మవారిని ప్రతిష్టించి, ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో చివరి రోజున,చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని గ్రామ వీధుల గుండా అట్టహాసంగా ఊరేగించి, భక్తిశ్రద్ధలతో ఆటపాటల భజన సంకీర్తనలతో మహిళల కోలాటంతో అమ్మవారికి హారతులు పట్టారు అనంతరం నిమజ్జన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమ్మవారి కరుణా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరిపై అమ్మవారి ఆశీస్సులు లభించాలని కోరుకుంటూ దసరా శరన్న నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామంలోని పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. గ్రామ ప్రజల సహకారంతో దసరా నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు భక్తులు మరియు శ్రీ చైతన్య యువజన సంఘం సభ్యులు, దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట సమస్యలపై అధికారులకు బిజెపి నేతల వినతి

### కొండపైకి టూవీలర్లను అనుమతించాలి

హైద్రాబాద్ (వాయిస్ టుడే):యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం కొండపై నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏ ఈ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ తిరుపతిగా పేరుగాంచినటువంటి పుణ్య క్షేత్రంలో అతిపెద్ద అన్నదానం సత్రం నిర్మించి దాన్ని ప్రారంభించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. దీని వలన మాలధారణ చేసిన భక్తులకు వసతి లేకుండా పోయిందన్నారు. దాంతోపాటు స్వామివారికి గోశాల కు వెటర్నరీ డాక్టర్ ఇంతవరకు నియమించలేదన్నారు. మెట్ల మార్గంలో లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సంస్కృత కళాశాల, శిల్ప కళాశాల కు శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. పేరుకే డార్మెటరీ ఉందని చెబుతున్న అక్కడ పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించలేదన్నారు. కొండపైకి టూ వీలర్ లను అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే మాకు ఏమీ తెలియదని రెగ్యులర్ ఆఫీసర్లు లేరని చెప్పడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ ,పట్టణ కార్యదర్శులు ఆలేటి కర్ణ ,సురేష్ ,ఆవుల సత్యనారాయణ ,సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి ,రంగసత్యం ,లెంకలపల్లి శ్రీను ,బెలిద అశోక్ ,తాళ్ల రాజిరెడ్డి, శివరాత్రి శ్రీశైలం ,విజయ్ ,శ్రీకాంత్ ,చందు ,కర్రే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదు సెట్ల థ్రిల్లర్‌లో ఢిల్లీపై అహ్మదాబాద్ విక్టరీ ప్రైమ్ వాలీబాల్..

హైదరాబాద్, ఆర్ఆర్ కేబుల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) లో ఐదు సెట్ల థ్రిల్లర్స్ అభిమానులను అలరిస్తున్నాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన మరో ఉత్కంఠ పోరులో అహ్మదాబాద్ డిఫెండర్స్ 3-2 (13-15, 13-15, 15-13, 15-8, 18-16) సెట్ల తేడాతో ఢిల్లీ తూఫాన్స్‌పై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. తొలి రెండు సెట్లు ఓడి ఓటమి అంచుల్లో నిలిచిన అహ్మదాబాద్ గొప్పగా పుంజుకొని తేడాతో ఢిల్లీని ఓడించింది. అద్భుత ప్రదర్శన చేసిన ఆ జట్టు ఆటగాడు అంగముత్తు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' గా నిలిచాడు. ఈ మ్యాచ్ రెండు తొలి రెండు సెట్లలో ఢిల్లీ తూఫాన్స్ పూర్తి ఆధిపత్యం చెలాయిస్తే.. ఆ తర్వాత అహ్మదాబాద్ అద్భుతంగా పుంజుకుని మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఆట ఆరంభంలో ఢిల్లీ కెప్టెన్, సెట్టర్ సక్లయిన్ తారిఖ్ తన మిడిల్ ఎటాకర్లను సమర్థవంతంగా ఉపయోగించుకున్నాడు. ఢిల్లీ ఆటగాడు జీసస్ చౌరియో పదునైన ఎటాక్స్‌తో అహ్మదాబాద్ డిఫెన్స్‌కు సవాల్ విసిరాడు.



## అమీన్పూర్‌లో అమ్మవారి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్పూర్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## శ్రావణ్ కుమార్‌కు విజయదశమి నంది పురస్కారం



తొర్రూరు, అక్టోబర్ 4 వాయిస్ టుడే : తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతిక బతుకమ్మ పండుగ మరియు విజయదశమి సంబరాల సందర్భంగా భువన సుస్వర మ్యూజిక్ అకాడమీ హన్మకొండ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ హన్మకొండ వేదికగా విజయదశమి 2025 నంది పురస్కారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తొర్రూరు నివాసి ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ పారిపల్లి శ్రావణ్ కుమార్ కు విజయదశమి నంది పురస్కారం 2025 అందచేశారు.కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఈవెంట్స్ ని తనదైన శైలిలో విజయవంతం చేసి మిమిక్రీ కళాకారుడిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి కొత్త కళాకారులకు తన ఈవెంట్ ఆర్గనైజషన్ లో అవకాశం కల్పిస్తున్న ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ కళారత్న శ్రావణ్ కుమార్ కీ నంది పురస్కారం అందచేస్తున్నట్టు భువన సుస్వర మ్యూజిక్ అకాడమీ సంస్థ నిర్వాహకురాలు కుమారి భువన అన్నారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కళరంగంలో చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి, తన కళాను గుర్తించి నంది పురస్కారం అందచేసిన భువన మ్యూజిక్ అకాడమీ వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో అకాడమీ కార్యదర్శి సింగర్ చోటు ఉపాధ్యక్షులు తురుపతయ్య, రాంనర్సింహులు, వాణి శ్రీ, కోశాధికారి జ్యోతి గౌరవ సలహాదారులు సీతలా రాఘవేందర్, ఉపేందరం మహేశ్వరం,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## తొర్రూర్‌లో సందడిచేసిన సినీ దర్శకుదు హరీష్

తొర్రూరు, అక్టోబర్ 4 వాయిస్ టుడే : మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రముఖ సినీ దర్శకులు గాదగాని హరీష్ దసరా పండుగ సందర్భంగా తొర్రూర్ కి విచ్చేసి, తన చిన్న నాటి మిత్రులతో మరియు ప్రాంత యువకులతో సరదాగా గడిపారు. ఇటీవల కాలంలో కిరణ్ అబ్బవరం నటించిన "క" సినిమా కి అసోసియేట్ దర్శకుడిగా పనిచేసి ఘన విజయం అందుకున్నారు. ఈ సందర్భంగా సినీ దర్శకులు గాదగాని హరీష్ మాట్లాడుతూ తొర్రూర్ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం ఉంది అని, చిన్ననాటి గుర్తులు మరువలేనివి అని, తొర్రూర్ రావడం సంతోషంగా ఉందని అన్నారు, సిని పరిశ్రమ లో అనేక చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసి, తన స్వీయ దర్శకత్వంలో "సిద్దార్థ రాయ్ ఫేమ్ హీరో గా, అనుప్ రూబెన్స్ సంగీత దర్శకులు గా, సురేష్ కెమెరా మాన్, సిని నటులు హైపర్ ఆది తదితర నటి నటుల తో రూపొందుతున్న సినిమా నిర్మాణ దశలో ఉన్నట్లు తెలియజేసారు. తొర్రూరు పట్టణ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా డైరెక్టర్ హరీష్ ను పట్టణ సోషల్ మీడియా నిర్వాహకులు ఘనంగా సన్మానించడం జరిగింది. తొర్రూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి డైరెక్టర్గా సినీ రంగంలో ఎదగడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంత వ్యక్తి సినీ రంగంలో గుర్తింపు పొందడం ఎంతో గొప్ప విషయం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్, రామ్మూర్తి, దిలీప్ , సందీప్, రియాజ్, నీరజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీరుస్తున్న హెూప్ ఫౌండేషన్ కొండ విజయ్ కుమార్

### 152 వారాల పాటు నిరంతర అన్నదానం



శేరిలింగంపల్లి, అక్టోబర్ 4 (వాయిస్ టుడే): ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్ప సేవ. చందానగర్లో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో అన్నదన కార్యక్రమం నిరంతరంగా చేస్తూ వస్తోంది. శనివారం, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 152వ వారాన్ని పూర్తి చేసుకుంది. ఈ ఒక్క రోజు సుమారు 2000 మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం చేశారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజేయడం పట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. 'రోజంతా కష్టపడితేగానీ పూట గడవదు. కానీ ప్రతి వారం ఇక్కడ ఉచితంగా భోజనం



దొరుకుతోంది. ఇది మాకు గొప్ప ఊరట' అని ఒక కూలీ భావోద్వేగంతో చెప్పారు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాల్లో హెూప్ ఫౌండేషన్ ఒక 'ఆశ'నింపింది.ఈ కార్యక్రమం లో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని 6న సిపిఎం ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ ఆఫీస్ ముందు ధర్నా

:- సిపిఎం రాష్ట్ర మిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఇంచార్జ్... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- భూములను కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని 6వ తెదీన సిపిఎం ఆధ్వర్యంలో 'హెచ్ఎండీఏ' ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండని సిపిఎం రాష్ట్ర మిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రజలకు పిలుపునిచ్చారు.



రీజనల్ రింగ్ రోడ్డులో (ఆర్ఆర్ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, ఆలైన్మెంట్ ను మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని ఈ నెల 6న సిపిఎం ఆధ్వర్యంలో హైదరాబాదులోని హెచ్ఎండీఏ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న "ధర్నా" లో నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి భూములను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో బస్వాపురం ప్రాజెక్టు, కాలువలకు, రోడ్లకు పెద్ద ఎత్తున రైతులు భూములు కోల్పోయారని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు ఒక రింగ్ రోడ్డు నుంచి ఇంకో రింగ్ రోడ్డు మధ్యన 40 కిలోమీటర్ల పరిధి ఉండాలని ఉన్న ఎందుకు దానిని అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంత్రుల, ఎమ్మెల్యేల, పెట్టుబడిదారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని విమర్శించారు. 100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం ,రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని, భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్స్ తో ఈనెల 6వ తెదీన నిర్వహిస్తున్న "ధర్నా" లో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహా కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, గ్రామ శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ , రైతులు కొండ పెద్ద వెంకటేష్, జక్కుల మల్లేశ్ , కొండ రమేష్, బబ్బురి రాజు, మాకోళ్ల మాకోళ్ల నర్సింహ,రాంపల్లి చంద్రయ్య, కొండ సాగర్, ముత్తిరెడ్డిగూడెం సిపిఎం శాఖ కార్యదర్శికూకుట్ల కృష్ణ,ముత్తిరెడ్డిగూడెంతదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం వడ్డెర కులస్థులను ఆదుకోవాలి

**ముఖ్యమంత్రితో చర్చలు జరిపే విధంగా అవకాశం కల్పించాలి**

**జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు గండికోట సంపత్**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వడ్డెరలను గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా మైనింగ్ శాఖ లాభాల నుండి 30శాతం బెనిఫిట్స్ ను వడ్డెర కులస్థుల కుటుంబాలకు ఇచ్చి ఆదుకున్నాయని హనుమకొండ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు గండికోట సంపత్ అన్నారు. శనివారం కాజీపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం వడ్డెరలకు మైనింగ్ శాఖ నుండి వచ్చే బెనిఫిట్స్ నుండి వడ్డెర కుటుంబాలకు ఒక రూపాయి కూడా కేటాయించక ఇబ్బందుల గురిచేసింనదన్నారు. ప్రజా పాలనతో ప్రజల వద్దకు వచ్చి ప్రజల సంక్షేమం కోరుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మైనింగ్ శాఖ నుండి ప్రభుత్వానికి వచ్చే లాభాల నుండి గత కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరలకు బెనిఫిట్స్ 30శాతం కేటాయించి ఇచ్చిన విధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. మా వడ్డెరల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లు సహాయం చేయాలని సంపత్ విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కడియం శ్రీహరి,రేవూరి ప్రకాష్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు లు వడ్డెరల జీవన విధానాన్ని గురించి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి వడ్డెర సంఘం నాయకులతో ముఖ్యమంత్రి చర్చలు జరిపే విధంగా అవకాశం కల్పించాలని జిల్లా ఎమ్మెల్యేలకు, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వడ్డెర సంఘం సీనియర్ నాయకులు సమ్మయ్య,అర్బన్ జిల్లా నాయకులు శ్రీనివాస్,కాజీపేట మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు కందిరాజు,యువజన నాయకుడు పల్లపు నవీన్,గండికోట సాంబరాజు,తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో దర్గా ఎందుకు ఆలయాన్ని మూసివేస్తే హిందువులతో ఆందోళనలు

- హిందూ మనోభావాలను దెబ్బతీసేందుకు ఇది పెద్ద కుట్ర
- పునర్నిర్మాణంలో దర్గాను తరలించండి
- ముస్లిం మసీదులలో ఎక్కడైనా హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా
- జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఫైర్

వేములవాడ అక్టోబర్ 4 ( వాయిస్ టుడే ) దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి స్పష్టం చేశారు. వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన దుయ్య బట్టారు. వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బందు చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా, రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పార్టీ పక్షాన ఉరుకునేది లేదని వ్యాఖ్యానించారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గోపి మరోసారి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు, బండ మల్లేశం జిల్లా కార్యదర్శి, గోపాడి సురేందర్రావు వేములవాడ అర్బన్ మండలం అధ్యక్షులు, బురుగుపల్లి పరమేష్ వేములవాడ రూరల్ బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుకు అందుకే సమస్యలు గుర్తుకు వచ్చాయి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 4 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు వచ్చే సరికి హరీష్ రావుకు సమస్యలు గుర్తుకు వచ్చాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. హైదరాబాదు నగర ప్రజలను పక్క దారి పట్టించడానికి హరీష్ రావు హడావుడి మొదలు పెట్టారు. కొత్తపేట టిమ్స్ హాస్పిటల్ దగ్గర హరీష్ రావు, బిఆర్ఎస్, ఎమ్మెల్యేలు షో చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రులను ఎందుకు నిర్మించలేదు. సమాధానం చెప్పాలి. మా ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి. వీటి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు అని అన్నారు.

## యాదా సరస్వతి చూపు సజీవం... నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపు

**సరస్వతి కుటుంబ సభ్యులను అభినందించిన సదాశాయ ఫౌండేషన్...**



ఇల్లందకుంట అక్టోబర్ 4 (వాయిస్ టుడే) : తాను మరణించిన తన కండ్లు మరొక ఇద్దరికి చూపును ఇవ్వాలని ఆమె కోరిక మేరకు ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన యాద సరస్వతి ఆదర్శప్రాయురాలు అని సదాశాయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి అభినందించారు. శుక్రవారం సాయంత్రం సరస్వతి ( 45 ) గుండెపోటుతో మృతి చెందారు. సరస్వతి మృతి విషయాన్ని బంధువుల ద్వారా తెలుసుకున్న మచ్చగిరి నరహరి జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నేత్రదానంపై వారి కుటుంబసభ్యులకు శనివారం అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించినారు. సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడంజరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , భర్త యాద వీరన్న, కుటుంబ సభ్యులను అభినందించి ప్రశంస పత్రం అందించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు, లగిశెట్టి చంద్రమౌళి పాల్గొని బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా శ్రీరామ శరన్నవరాత్రుల ఉత్సవాలు , శాంతి కల్యాణం

**- దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు**

ఇల్లందకుంట అక్టోబర్ 4 (వాయిస్ టుడే): ప్రముఖ పుణ్యక్షేత్రం ,అపర అయోధ్య పురి,అపర భద్రాద్రిగా పెరు పొందిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం యందు దసరా ( శ్రీరామ శరన్నవరాత్రుల వేడుకలు) అత్యతంత వైభవంగా ఊరి గ్రామ దేవాలయం నందు శనివారం రోజు నిత్య కల్యాణం తో ముగిశాయి. ఊరి గుడిలో పూజలు, అభిషేకాలు, రోజు వారి అర్చనలతో మరియు అన్నదానం తో ముగించడమైనది. ఈ కార్యక్రమంలో అర్చకులు వంశిధరచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు కిరణ్ ,రాంరెడ్డి జూనియర్ అసిస్టెంట్ మల్లారెడ్డి,ఆలయ సిబ్బంది రాజు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ విద్యార్థిని సత్కరించిన ఎమ్మెల్యే కే.ఆర్

**తన వంతు సహాయక సహకారాలను అందిస్తానని హామీ**

**గణేష్ విద్య కొనసాగించేందుకు దాతలు సహకరించాలని విజ్ఞప్తి**

హనుమకొండ, వాయిస్ టుడే: చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటూ కష్టాలను తట్టుకుని ఎలాంటి శిక్షణ లేకుండానే ఎంబిబిఎస్ సీటు సాధించడం ఎంతో గర్వకారణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎనుమాముల గ్రామానికి చెందిన అరుముల్లా గణేష్ ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గణేష్ ను శనివారం తన నివాసానికి పిలిపించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి గణేష్ వైద్య విద్యకు అవసరమైన పరికరాలను అందజేస్తూ ప్రస్తుతం మరియు భవిష్యత్తులో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా దాతలు ముందుకు వచ్చి గణేష్ విద్య కొనసాగించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు దామెర ఆనందం, సౌరం ప్రభాకర్, మాణిక్యం, అభికేషం, సౌరం అభిలాష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల ట్యాక్స్ చెల్లించకుంటే వాహనాలు సీజ్ చేస్తాం

- ప్రత్యేక తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తాం
- జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 4 (వాయిస్ టుడే) జిల్లాలో సరుకు, ప్రయాణికులను చేరవేసే వాహనాలకు సంబంధించిన 4,419 గల వాహనాల యజమానులు పన్ను చెల్లించాలని జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్ ఒక ప్రకటనలో సూచించారు. ఆయా వాహనాలు రోడ్డు టాక్స్ కట్టకుండా వినియోగిస్తున్నారని తెలిపారు. సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి 2,787 వాహనాలు, వేములవాడ డివిజన్ కి సంబందించి 1,632 వాహనాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో 11,425 వాహనాలు తిరుగుతున్నాయని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ దివిజన్ లో 6,647, వేములవాడ డివిజన్ లో 4778 ఉన్నట్టు రికార్డ్ లో ఉందని పేర్కొన్నారు. ట్యాక్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని వాహనాల యజమానులు ట్యాక్స్ చెల్లించి ఫిట్ నెస్ చేయించుకోవాలని సూచించారు. సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు బుక్ చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- కాంగ్రెస్ పార్టీ,ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తాం.
- స్థానిక పోరులో హుజూరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్థాం

జమ్మికుంట అక్టోబర్ 4 (వాయిస్ టుడే): స్థానిక సంస్థల ఎన్నికల ముందు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో జోష్ కనిపిస్తుంది. జమ్మికుంట మండల అధ్యక్షుడు పరశు రామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ పుల్లూరి సదానందం ఆధ్వర్యంలో జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామం నుండి పలువురు బీఆర్ఎస్,బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్నాయని,స్థానికంగా హుజురాబాద్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రణవ్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.







# రైతులను నడిరోడ్డు మీద నిలబెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి... రేవంత్ పాలనలో అదొగతి**

**కల్వల ప్రాజెక్ట్ పూర్తిచేయకుంటే ఆందోళన తప్పదు**

**ఆరు గ్యారంటీలు.. 420 హామీలను నెరవేర్చని 420 కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రజలంతా మన వైపే... విజయం కూడా మన వైపే - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

వీణవంక అక్టోబర్ 4 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఎగనామం పెట్టి రైతులను నడిరోడ్డుపై నిలబెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు హుజురాబాద్ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి. శనివారం వీణవంక లోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించకుండా రైతులను రోజుల తరబడి యూరియా కేంద్రాల ముందు నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలతో 420 మోసపు హామీలు ఇచ్చి 420 ప్రభుత్వంగా ప్రజల ముందు నిలిచిందని అన్నారు. ముఖ్యంగా రైతుల విషయంలో మరి దారుణంగా తయారైందని 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు రైతు బీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. బోనస్ విషయంలో కూడా ఇప్పటివరకు రైతులకు అందించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అదొగతి పాలవుతుందని అన్నారు. వీణవంకకు సంబంధించిన కలువల ప్రాజెక్టు పూర్తయితే చాలామంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, వెంటనే కల్లోల ప్రాజెక్టు పూర్తి చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతానని హెచ్చరించారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దమన కాండను గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన చేసిందేమీ లేదని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ లో ఇక్కడ రెండు వర్గాలు ఉన్నాయని, బీఆర్ ఎస్ కి ఒకే ఒక్క వర్గం ఉందని అది కేసీఆర్ వర్గమని అన్నారు. అసలు ఈ పార్టీలో పోటీ చేసే అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తి చెంది ఉన్నారని, ప్రజలంతా కేసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇకపై జరిగే ప్రతి ఎన్నికలోను ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాలా బాలకిషన్, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ లతా, శ్రీనివాస్ లతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

**- టీజీ ఎండీసీ ఎండీ భావేష్ మిశ్రా**

జమ్మికుంట అక్టోబర్ 4 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలో ని ఇసుక లోడింగ్‌లలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇసుకను ప్రజా అవసరాలకు రవాణా చేయాలని తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీ ఎండీసీ) మేనేజింగ్ డైరెక్టర్ భావేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పీవో వినయ్‌తో కలిసి కరీంనగర్ జిల్లాలోని కొండపాక బ్లాక్ 1, బ్లాక్ 2 ఇసుక క్వారీలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్వారీల్లో జరుగుతున్న ఇసుక లోడింగ్ ప్రక్రియను, నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇసుక రవాణాకు సంబంధించిన పత్రాలను, డిజిటల్ ట్రాకింగ్ విధానాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది ప్రతి నిత్యం ఇసుక రవాణా, లోడింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అనధికారిక రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోవాలని సూచించారు. ఇసుక రవాణాలో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై ఉక్కుపాదం మోపాలని, ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎండి. భావేష్ హెచ్చరించారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా లోడింగ్ సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాల గురించి కూడా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్వారీల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఇసుక రవాణా వల్ల ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇసుక క్వారీ నిర్వహణ పర్యావరణ నిబంధనలకు లోబడి ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీలో టీఎండీసీ ఎండీ భావేష్ మిశ్రా, పీవో వినయ్ తో పాటు మైనింగ్ శాఖకు చెందిన ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయాలని డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిందే రవితేజ



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 4 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన మిందే రవితేజ, మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో పుట్టి, క్యాంపస్ సెలక్షన్ లో ఉద్యోగలు వచ్చిన వదులుకొని ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో, వచ్చిన ఉద్యోగాలు వదులుకొని, ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయాలని, గ్రూప్1, లో ప్రతిభ చాటి డిప్యూటీ కలెక్టర్ గా రవితేజ పోస్టింగ్ అందుకొని కామారెడ్డి జిల్లాలో శిక్షణ అధికారి గా ఎంపికయ్యారు. దాచారం గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రాజన్న ఆలయాన్ని మూసి వేస్తే ఊరుకోం: బిజెపి జిల్లా అధ్యక్షుడు గోపి

**ఆలయాన్ని మూసివేస్తే వేలాది మంది హిందువులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు**



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 4: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణం లో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే, పెద్ద కుట్ర జరుగుతుందని. ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన దుయ్య బట్టారు. వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తుల కు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బందు చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదుల లో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా, మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పార్టీ పక్షాన కోరుకునేది లేదని వ్యాఖ్యానించారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాది మంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గోపి మరోసారి హెచ్చరించారు. ఈ సమావేశంలో వేములవాడ రూరల్ బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గాంధీ చూపిన మార్గంలో నడవాలి

మహబూబ్నగర్ జిల్లా వాయిస్ టుడే( అక్టోబర్ 4): జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలోనే నడవాలని నాయకులు అన్నారు అడ్డాకుల మండలంలోని పొన్నకల్ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పొన్నగల్ గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరిన అప్పానోలా మురళి

**కాంగ్రెస్ కండువా వేసి స్వాగతం పలికిన శ్రీ నారాయణ్ రావు పాటిల్**


నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 4: ముధోల్ మండలం లోని అష్ట గ్రామానికి చెందిన అప్పానోలా మురళి బీజేపీ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీ లో ముధోల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లే నారాయణరావు పటేల్ అప్పానోలా మురళి కాంగ్రెస్ కండ్వా వేసి స్వాగతం పలికిన నారాయణ్ రావు పాటిల్ మురళి మాట్లాడుతూ బిజెపి పార్టీలో ఎటువంటి అభివృద్ధి జరగదు అని ఊహించి మరియు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి మరియు గతం లో ఏమ్మెల్యే గా ఉన్నపుడు శ్రీ నారాయణ్ రావు పాటిల్ హయం లోనే జరిగిన అభివృద్ధి తిరిగి 15 సం రాల తర్వాత వారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతుంది కావున వారి నేతృత్వంలోని అభివృద్ధి జరుగుతుందని అని మాట్లాడేరు మరియు ఈరోజు వారి నేతృత్వంలో తను చేరుతున్నట్టు మాట్లాడడం జరిగింది సురుగుల శ్రీనివాస్. సతీష్. ప్రణయ్ ముత్యం.తదితరులు బీజేపీ పార్టీ నుండి విడి కాంగ్రెస్ పార్టీ లో చేరేరు. మరియు ఈ కార్యక్రమం లో ముధోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి మరియు అష్ట శ్రీనివాస్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే ముత్యం రెడ్డి కుబీర్ మండలం అధ్యక్షులు బషీరుదిన్ సీనియర్ నాయకులు బంక బాబు యూవ నాయకుడు పురం శెట్టి రవి కుమార్ మరియు శివాజీ మరియు శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 4 బీ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఈరోజు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, సూచనల మేరకు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సమన్వయంతో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల జడ్పీటీసీ ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో నియోజకవర్గాల వారీగా,గ్రామాల వారీగా పోటీ చేసే ప్రతిపాదిత అభ్యర్థుల పేర్లను ప్రభుత్వం ప్రకటించిన స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారం ప్రతి ఎంపీటీసీ స్థానానికి ముగ్గురు పేర్లు పంపడం జరిగింది. అని అన్నారు. జడ్పిటిసి బీసీ జనరల్ స్థానానికి అత్యధికంగా 9 మంది నాయకులు, ఆశావాహులు తమ పేర్లను నమోదు చేసుకోవడం , మండలంలోని తంగళ్ళపల్లి ఎంపీటీసీ 2 జనరల్ స్థానానికి 11 మంది పేర్లను నమోదు చేసుకోవడం జరిగింది.కార్యక్రమం ప్రజాప్రతినిధులు మార్కెట్ కమిటీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామాల అధ్యక్షులు, మండల కమిటీ నాయకులు అన్ని విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు భూత్ అధ్యక్షులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధన్బాద్ నందు ఉచిత మెడికల్ మెగా క్యాంపు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 4: ఏరియాలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా ధన్బాద్ గ్రామము నందు ఉచిత మెడికల్ క్యాంప్ సింగరేణి మెడికల్ %డ% హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా ధన్బాద్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు తేదీ.04.10.2025 న ఉదయం 10.00 గంటలకు నుండి సాయంత్రం 1.00 గంటల వరకు ధన్బాద్ పంచాయతీ కార్యాలయం నందు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను కల్పించి వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఈ యొక్క ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన వారికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు తేదీ. 26.08.2025 నుండి 04.10.2025 వరకు వికే కోల్ మైన్స్ ప్రభావిత 10 గ్రామాలకు నిర్వహించారు 750 మందికి పైగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకున్నారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం ఆర్ కే ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, ధన్బాద్ గ్రామ సెక్రెటరీ ఉపేందర్ గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 5 అక్టోబరు 2025

# ప్రేమ పోరాటంలో అసువులే పోయాయ్!

## నమ్మించి మోసం చేసిన ఓ కానిస్టేబుల్

## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

గద్వాల కలెక్టరేట్: ప్రేమను.. పెళ్లి పీటల దాకా తీసుకెళ్లేందుకు చేసిన పోరాటంలో ఓ యువతి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. హత్యా... ఆత్మహత్యా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నా ప్రేమను గెలిపించుకునే క్రమంలో ఆమె జీవితం అర్థాంతరంగా ముగిసిపోయిందన్నది వాస్తవం. ఈ ఉదంతానికి జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోనిపల్లె గ్రామం సాక్షీభూతంగా నిలిచింది. స్థానికులు, బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రఘునాథ్‌గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ప్రియాంకలు హైదరాబాద్‌లో ఓ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకుంటున్న సమయంలో ప్రేమలో పడ్డారు. రఘునాథ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. జోగులాంబ జిల్లా మల్దకల్‌లో ఉద్యోగంలో చేరాక అతడు.. ఆమెను దూరం పెడుతూ వచ్చాడు. మార్పును గమనించిన ఆమె పెళ్లి చేసుకుందామని అడిగే సరికి మరింత దూరం పెట్టాడు. దీంతో ప్రియుడి ఇంటి ముందు ప్రియాంక నిరసనకు దిగింది. ఫలితం లేకపోవడంతో జులై 17న గట్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు కేసు నమోదు చేసి రఘునాథ్‌ను రిమాండ్‌కు తరలించారు. అధికారులు అతడిని సస్పెండ్ చేశారు.



### ఎన్ని చేదు అనుభవాలు ఎదురైనా భరిస్తూ..

రఘునాథ్ రిమాండ్‌కు వెళ్లినప్పటి నుంచి ప్రియాంక చిన్నోనిపల్లిలోని అతడి ఇంట్లోనే ఓ గదిలో నివాసం ఉంటోంది. ఎన్ని చేదు అనుభవాలు ఎదురైనా భరించింది. గ్రామంలో ఎవరైనా ఆమెకు భోజనం పెడితే అతడి కుటుంబ సభ్యులు తిట్టేవారు. ఇలా మూడు నెలలుగా ఎదురుచూస్తోంది. దసరాకు ఇంటికి రావాలని తాను ఫోన్ చేస్తే... జైలు నుంచి రఘునాథ్ మల్దకల్ వచ్చాడని, కలిసి వస్తానని చెప్పిందని ప్రియాంక తండ్రి తెలిపారు. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం ఉదయం సమాచారం అందడంతో తాము గద్వాలకు వచ్చినట్లు వివరించారు. ప్రియుడిని కలిసి వచ్చాక శుక్రవారం రాత్రి ప్రియాంక గదిలో ఉన్న సమయంలో విద్యుత్తు సరఫరా నిలిపి వేసి, రఘునాథ్ కుటుంబ సభ్యులు ఆమెతో బలవంతంగా పురుగుల మందు తాగించి... తెల్లవారుజామున గద్వాల ఆసుపత్రికి తరలించారని ఆయన తెలిపారు. తన కూతురు ఆత్మహత్య చేసుకోలేదని హత్య చేశారని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రఘునాథ్‌ను పూర్తిగా విధుల నుంచి తొలగిస్తూ ఎస్పీ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. అతడితోపాటు 22 మందిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## నాగార్జునసాగర్‌లో పర్యాటకుల కోలాహలం

నాగార్జునసాగర్ అక్టోబర్ 4 వాయిస్ టుడే ప్రతినిధి : అంతర్జాతీయ పర్యాట కేంద్రమైన నాగార్జునసాగర్ లో శనివారము పర్యాటకుల సందడి కోలాహలం నెలకొంది వరుస సెలవు దినాలు రావడం నేపథ్యంలో నాగార్జునసాగర్ సందర్శనకు వచ్చిన పర్యాటక సంఖ్య కూడా పెరిగింది దీంతో నాగార్జునసాగర్ ప్రధాన డ్యాము కొత్త బ్రిడ్జి బుద్ధవనం అణుపు ఎత్తిపోతల జలపాతం పర్యాటకులతో కోలాహలం నిడింది కొత్త బ్రిడ్జి ప్రధాన డాం పరిసరాలలో పర్యాటకుల సందడి నెలకొంది.

## మావోయిస్టును కాపాడిన పోలీసులు



చర్ల: అడవిలో తీవ్ర గాయాలపాలైన ఓ మావోయిస్టు సభ్యురాలిని పోలీసులు కాపాడిన ఘటన ఛత్తీస్‌గఢ్‌లో చోటుచేసుకొంది. బీజాపూర్ జిల్లా మద్దేడు పోలీసు స్టేషన్ పరిధిలోని బందెపార అడవుల్లో శనివారం ఈ ఘటన చోటుచేసుకొంది. బందెపార అడవుల్లో మావోయిస్టులు ఐఈడీ అమర్చుతుండగా అది ప్రమాదవశాత్తు పేలింది. దీంతో అక్కడే ఉన్న మావోయిస్టు సభ్యురాలు గుజ్జా సోదికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఆమెను సహచర మావోయిస్టులు అక్కడే వదిలేసి వెళ్లారు. ఆమె ఆయుధాన్ని సైతం తీసుకొని వెళ్లిపోయారు. గ్రామస్థుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి వెళ్లి ఆమెను బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## దామోదర్ రెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే నాయిని నివాళి



హనుమకొండ, వాయిస్ టుడే: ఇటీవలే పరమపదించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని దామోదర్ రెడ్డి నివాసంలో ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన నాయిని రాజేందర్ రెడ్డి తనతో ఉన్న అభిమానాన్ని, అనుభవాన్ని, ఆప్యాయతను పంచుకున్నారు. ఆ మహనీయుడి లేని లోటు తీరనిది, వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.

# దామన్నకు అంతిమ వీడ్కోలు

## హాజరైన పార్టీ శ్రేణులు, ప్రముఖులు



సూర్యాపేట, తుంగతుర్తి: మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అంత్యక్రియలను ప్రభుత్వ అధికార లాంఛనాలతో శనివారం నిర్వహించారు. తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి అభిమానులు, నాయకులు, కార్యకర్తల సందర్శనార్థం సూర్యాపేటలోని కాంగ్రెస్ కార్యాలయానికి ఆయన పార్థివదేహాన్ని తీసుకువచ్చారు. అనంతరం తుంగతుర్తిలోని ఆయన స్వగృహానికి తరలించారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం మంత్రిగా పనిచేసి అప్పటి, ఇప్పటి రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన నేత కావడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. శనివారం మధ్యాహ్నం రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్థివదేహాన్ని వారి వ్యవసాయక్షేత్రానికి తరలించగా కుమారుడు సర్వోత్తంరెడ్డి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. దామోదర్‌రెడ్డి అంత్యక్రియలకు ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, పద్మావతి, కుంభం అనిల్‌కుమార్, వేముల వీరేశం, జగదీశ్‌రెడ్డి, బాలునాయక్, లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు సత్యం, శంకర్‌నాయక్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, మాజీ ఎంపీలు రాజయ్య, వి.హనుమంతరావు పాల్గొన్నారు.

### కడసారి చూసి..కన్నీరు పెట్టి

దామోదర్‌రెడ్డి పార్థివ దేహాన్ని తుంగతుర్తిలోని ఆయన నివాసానికి తీసుకురాగా ప్రజలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ నాయకుడు ఇక లేడని పలువురు కార్యకర్తలు కన్నీటి పర్యంతమయ్యారు. తమ ఉన్నతికి కృషిచేసిన గొప్పనాయకుడు దామన్న అంటూ పెద్దపెట్టున రోదించారు.

## ద్విచక్ర వాహనం కొనివ్వలేదని..

## విద్యార్థి ఆత్మహత్య

నూతనకల్: ద్విచక్రవాహనం కొనివ్వలేదని మనస్తాపానికి గురైన విద్యార్థి(17) శనివారం బలవన్మరణానికి పాల్పడిన ఘటన నూతనకల్ మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... తిరుమలగిరిలో పాలిటెక్నిక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి దసరా పండగకు ఇంటికి వచ్చాడు. ద్విచక్ర వాహనం కొనిస్తేనే కళాశాలకు వెళ్తానని చెప్పడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థి శనివారం మధ్యాహ్నం తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## బైకు చోరీకి యత్నం..

## యువకుడిపై పెట్రోలు పోసి నిప్పు

### తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలు

చేగుంట: ద్విచక్ర వాహనం చోరీ చేయబోయిన ఇద్దరు యువకుల్లో ఒకరిపై స్థానికులు పెట్రోల్ పోసి నిప్పంటించగా.. తీవ్రంగా గాయపడిన ఘటన మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై చైతన్యరెడ్డి తెలిపిన వివరాలు.. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం జంగరాయికి చెందిన మహిపాల్, యవాన్ అనే యువకులు శుక్రవారం రాత్రి అదే జిల్లా వడియారంలో బైకు చోరీకని వచ్చారు. చోరీ చేశాక పారిపోయేందుకు అక్కరకొస్తుందన్న ఉద్దేశంతో యవాన్ సీసాలో పెట్రోలు పోయించుకొని జేబులో పెట్టుకున్నాడు. వారు అపహరించిన ద్విచక్రవాహనంలో పెట్రోలు లేకపోవడంతో కొంతదూరం నెట్టుకెళ్లి ఇంధనాన్ని పోద్దామనుకున్నారు. మహిపాల్ బైక్‌ను నెట్టుకెళుతుండగా దుర్గామాత నిమజ్జనోత్సవంలో ఉన్న కొందరు యువకులు గమనించి వారిని చితకబాదారు. ఎదుర్కొనే ప్రయత్నం చేసిన యవాన్‌ను అదుపులోకి తీసుకొని గ్రామంలో స్తంభానికి కట్టేశారు. అతని జేబులో ఉన్న పెట్రోల్ చల్లి నిప్పంటించారు. ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి అప్పటికే తీవ్రంగా గాయపడిన యవాన్‌ను సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. మహిపాల్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.



## నవాబు పేట్ శివాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 4 : (జడ్చర్ల )నవాబు పేట్ మండలం కేంద్రంలో శివాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది సద్దుల బతుకమ్మ చివరి రోజు సందర్భంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం పద్ధతిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శివాలయం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి వద్ద లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రదానం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-04 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో భవాని దుర్గా నవరాత్రుల ఉత్సవాలు చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో దుర్గామాత లక్కీ డ్రా నిర్వహించడం జరిగింది. లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి శివ సాయి రైస్ మిల్ యజమానికి ఎలక్ట్రిక్ స్కూటీ,రెండవ బహుమతి వాషింగ్ మిషన్ వినయ్, మూడవ బహుమతిగా కొడారి సతీష్ ముప్పై రెండు ఇంచెస్ కలర్ టీవీ,ముగ్గురు లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వలస నిలయ మాట్లాడుతూ భక్తులందరూ అమ్మవారి దీవెనలతో నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు. అనంతరం అమ్మవారి చీరలు నగలు వేలం పాట వేశారు. అనంతరం భక్తులకు ఓడి బియ్యం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ దేవాలయ కమిటీ చైర్మన్ వలస నీలయ్య, ఐత్రాజు పల్లి మాజీ ఎంపీటీసీ దికొండ భూమేష్, పూసాల సాంబమూర్తి, బీకాం శంకర్, పేగడ కిషన్, వడ్నాల రమేష్, శ్రీరామల శంకర్, గుండేటి రమేష్, పెగడ అంజయ్య, పూసాల అంజయ్య, వద్దంటి ప్రశాంత్, బుర్ర సునీల్, కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు నూతన డీజీపీని కలిశారు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-04 వాయిస్ టుడే: హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో నూతనంగా డీజీపీ గా నియమితులైన శివదర్ రెడ్డి ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సాగర్ సందర్శించిన సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్



నాగార్జునసాగర్ అక్టోబర్ 4 వాయిస్ టుడే ప్రతినిధి : అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ శనివారం నాడు సందర్శించారు. ఇటీవల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య కాలం చేయడంతో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బెల్లంకొండ పాలెంలో దశదిన కార్యక్రమం నిర్వహించగా ఆ కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్ వెంకటరమణ శుక్రవారం రాత్రి నాగార్జునసాగర్ లోని విజయ విహార్ టూరిజం అతిథిగృహానికి చేరుకొనుగా విజయ విహార్ అతిథి గృహానికి చేరుకోగా నిడమనూరు కోర్టు న్యాయమూర్తి స్వప్న ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వెంకటరమణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య సలహాదారులు శ్రీనివాస రాజులతో కలిసి నాగార్జునసాగర్ లోని ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని, నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యామ్ వివరాలను, నాగర్జున కొండ చారిత్రక విశేషాలను వివరించారు. వీరితో పాటు తిరుమలగిరి సాగర్ తాసిల్దార్ అనిల్ కుమార్, సాగర్ ఎస్ ఐ ముత్తయ్య, నాగార్జునసాగర్ డ్యాం అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణయ్య, సాగర్ డ్యాం భద్రత అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి, జెన్కో అధికారులు తదితరులు ఉన్నారు.